www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 4 జనవరి 2026

సంగారెడ్డి సంచిక : 178 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-


## ఫిబ్రవరి 1 నుంచి కొత్త ఫాస్టాగ్ నిబంధనలు

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి కార్లు, జీపులు, వ్యాన్లు సహా అన్ని వాహనాలకు నో యువర్ వెహికల్ (కేవైవీ) పక్రియను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్ కస్టమర్ల సౌకర్యాన్ని మెరుగు పరచడం, హైవేలో వారు ఎదుర్కొం టున్న యాక్టివేషన్ ఇబ్బందులను తొలగించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. అన్ని పత్రాలు ఉన్నప్పటికీ కేవైవీ పక్రియ వల్ల ఫాస్టాగ్ యాక్టివేషన్ కోసం ఎక్కువ సమయం వృధా అవుతోందని, అందుకే ఈ నిబంధనను తెచ్చినట్టు ఎన్‌హెచ్‌ఏఐ స్పష్టం చేసింది. ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు సైతం కేవైవీ అవసరంలేదని పేర్కొంది.

# బల్దియా పీఠం మనదే!

## పుర పోరుకు పార్టీల సమాయత్తం

- రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు 20వ తేదీలోగా నోటిఫికేషన్!
- రిజర్వేషన్లకు అనుగుణంగా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే పనిలో పార్టీ ముఖ్య నేతలు
- పార్టీల పేరుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు
- పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా జరిగాయి
- పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద నిర్వహించనున్నారు.




హైదరాబాద్

పురపాలక సంఘాల పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం ముసాయిదా ఓటరు జాబితాను వార్డుల వారీగా అధికారులు ప్రకటించి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు బల్దియాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అవసరమైన వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు క్షేత్ర స్థాయిలో బలమున్న అభ్యర్థులను గుర్తించే పనిలో పార్టీల ముఖ్యనేతలు సర్వేలు చేపడుతున్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా జరిగాయి. పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఈ పోరును ప్రతిష్ఠాత్మకంగా - మిగతా3లో



## బీజేపీకి చెక్.. కాంగ్రెస్ పార్టీతో విజయ్ పొత్తు?

- తాజా సమాచారం ప్రకారం టీవీకే.. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నం
- టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు
- రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని, మత తత్వానికి వ్యతిరేకం
- టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు

## తప్పుడు చరిత్ర రాసే ప్రయత్నంలో కేంద్రం

- తప్పుడు చరిత్రను రాసే ప్రయత్నం చేస్తోంది
- ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అంటూ తీవ్ర విమర్శలు
- 'మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు..
- ప్రపంచం గర్వించదగిన త్యాగశీలి
- ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది




హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం తప్పుడు చరిత్రను రాసే ప్రయత్నం చేస్తోందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు.. - మిగతా3లో



## తెలంగాణ నుంచే ఇవన్నీ నేర్చుకున్నాను

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందు ఉండాలి
- ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు
- వంద మైళ్ళ ప్రయాణం కూడా ఒక్క అడుగుతో ప్రారంభం అవుతుంది
- రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం
- తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది
- ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించింది

జగిత్యాల

జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల - మిగతా3లో

# అసెంబ్లీలో రండి.. తేల్చుకుందాం

- బీఆర్ఎస్ నేతలకు సీఎం సవాల్
- అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదు
- బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు
- అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నాం
- కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదు
- హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారు
- కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నాం



హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు - మిగతా3లో



## వంద కోట్ల స్కామ్.. మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ

- టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపణ
- ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాలు బీజేపీ వెల్లడి
- వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శ



## దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్య ఎక్కడున్నారో తెలియడంలేదు

- వెనెజులా ఉపాధ్యక్షురాలు
- అమెరికా దాడుల తర్వాత అధ్యక్షుడు మదురో ఆచూకీ లేకుండా పోయిన వైనం
- మదురో బతికే ఉన్నారో లేదో చెప్పాలని అమెరికాను డిమాండ్ చేసిన ఉపాధ్యక్షురాలు
- మదురో దంపతులను బంధించి దేశం దాటించామని ట్రంప్ ప్రకటన
- కారకాస్‌లో భారీ పేలుళ్లతో అమెరికా సైనిక ఆపరేషన్
- దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన వెనెజులా ప్రభుత్వం



## అది మినహాయింపు మాత్రమే

- దర్యాప్తు సంస్థలకు గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- దర్యాప్తు ప్రారంభం నుంచే గడువులు విధించడం సరికాదు
- న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసం
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదు

# అది మినహాయింపు మాత్రమే

నేరాల దర్యాప్తును పూర్తి చేయడానికి న్యాయస్థానాలు కాల పరిమితులను విధించడం అనేది అన్ని సందర్భాల్లో జరగదని, అది అసాధారణ పరిస్థితుల్లో ఇచ్చే మినహాయింపు మాత్రమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే గడువు అనేది ప్రతి కేసులో అనుసరించాల్సిన నియమం కాదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వుపై విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. నకిలీ పత్రాలతో ఆయుధ లైసెన్సు పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కేసులో యూపీ పోలీసులు 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, అంతవరకు నిందితులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదని, దర్యాప్తులో విపరీతమైన ఆలస్యం జరిగి బాధితులకు లేదా నిందితులకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాత్రమే స్పందించి ఇలాంటి ఆదేశాలు ఇస్తాయని కోర్టు పేర్కొంది. కోర్టుల జోక్యంపై కూడా ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. దర్యాప్తులో జరిగే ఆలస్యం వల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని భావించినప్పుడు మాత్రమే కోర్టులు జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాత తీర్పులను ఉటంకిస్తూ, దర్యాప్తు గడువుపై ఆంక్షలు విధించడం ఎప్పుడూ అరుదుగానే ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. అంతేకాకుండా, దర్యాప్తు ప్రారంభంలోనే కాలపరిమితులు విధించడం కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, దర్యాప్తు సంస్థలకు విచారణ ప్రారంభంలోనే గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. దర్యాప్తు అనేది సంక్లిష్టమైన ప్రక్రియ అని, దానికి ముందే గడువు విధించడం వల్ల విచారణ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చుని కూడా



ధర్మాసనం పేర్కొంది. దర్యాప్తులో అనవసర ఆలస్యం, నిలకడలేని పరిస్థితి, న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసమని తెలిపింది. అందుకే కాలపరిమితులు విధించడం అనేది మినహాయింపు మాత్రమే తప్పితే అది నియమం కాదని వ్యాఖ్యానించింది. దర్యాప్తు ప్రారంభంలోనే కోర్టులు గడువు వల్ల వల్ల ఆయా సంస్థల సంస్థల స్వతంత్రత దెబ్బతింటుందని అభిప్రాయపడింది. దర్యాప్తును నిరంతరం కొనసాగించడానికి రాజ్యాంగం అనుమతించదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 21 ప్రకారం, వేగవంతమైన విచారణతో పాటు 'సకాలంలో దర్యాప్తు' కూడా ఒక ప్రాథమిక హక్కుగా పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు జరిగే వివరణలేని జాప్యం అనేది వ్యక్తిగత స్వేచ్ఛకు విఘాతమే అని కోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తులోని ఆచరణాత్మక ఇబ్బంది లను గౌరవిస్తూనే జాప్యం వల్ల న్యాయ ప్రక్రియకు ముప్పు వాటిల్లుతున్నప్పుడు న్యాయస్థానాలు కచ్చితంగా జోక్యం చేసుకోవాలని చెప్పింది. అలాగే, అలహాబాద్ హైకోర్టు నిందితులకు కఠిన చర్యల నుంచి రక్షణ కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. నిందితులకు కేవలం మరో రెండు వారాల పాటు మాత్రమే రక్షణ ఉంటుందని, ఆ తర్వాత చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకోవచ్చని సూచించింది. దర్యాప్తు అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని చెప్పింది. అందుకే దర్యాప్తు సంస్థలకు కొంత వెసులుబాటు అవసరమని కోర్టు అభిప్రాయపడింది. అయితే ఈ వెసులుబాటు అనేది జాప్యానికి సాకుగా మారకూడదని కూడా సూచించింది.

# శబరిమల అప్‌డేట్..
# 2,92,555 మంది అయ్యప్ప భక్తులు

**మకరవిలక్కు:** కేరళలోని శబరిమలలో అయ్యప్ప భక్తుల రద్దీ కొనసాగుతోంది. నిన్న సాయంత్రం(శుక్రవారం) వరకు 2,92,555 మంది అయ్యప్ప భక్తులు శబరిమల దర్శనం చేసుకున్నారు. జనవరి 14వ తేదీన మకరజ్యోతి దర్శనం ఉన్న నేపథ్యంలో భారీ సంఖ్యలో అయ్యప్ప భక్తులు శబరికి చేరుకునే అవకాశం ఉంది. శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఎటుచూసినా భక్తజనులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. స్వామి అయ్యప్ప నామస్మరణతో శబరిమల ఆలయం భక్తి వాతావరణంతో నిండిపోయింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు శబరిమలకు తరలి వెళ్తున్నారు. ఇక, డిసెంబర్ 30న మకరవిలక్కు తెరిచినప్పుడు 57,256 మంది భక్తులు అయ్యప్పను దర్శనం చేసుకున్నారు. అలాగే, జనవరి ఒకటో తేదీ సాయంత్రం ఆరు గంటల నుండి జనవరి రెండో తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు 75,267 మంది భక్తులు ఆలయ దర్శనం చేసుకున్నారు. మొత్తంగా మకరవిలక్కు మహోత్సవ సందర్భంగా డిసెంబర్ 30న నుంచి నిన్న సాయంత్రం వరకు 2,92,555 మంది అయ్యప్ప భక్తులు ఆలయానికి విచ్చేశారు.



**మకరజ్యోతి దర్శనం..**

ఇదిలా ఉండగా.. శబరిమలలో మకర జ్యోతి దర్శనం జనవరి 14, 2026 సాయంత్రం సుమారు 6:30గ్రావీ నుండి 6:55 గ్రావీ (ఆూ) మధ్య జరుగుతుందని అంచనా. ఈ సమయంలో భక్తులు పొన్నంబలమేడు వద్ద ఆకాశంలో కనిపించే దివ్యమైన జ్యోతిని దర్శిస్తారు. ఈ జ్యోతి అయ్యప్ప స్వామి ఆశీస్సులను సూచిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.

**ఆధ్యాత్మిక ప్రాముఖ్యత**

మకర జ్యోతి శబరిమల యాత్రలో అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక ఘట్టం. ఈ జ్యోతి అయ్యప్ప స్వామి దివ్య సాన్నిధ్యాం తోపాటు ఆధ్యాత్మిక శక్తిని, శాంతిని ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం. మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వల్ల ఈ సమయం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఈ సందర్భంగా భక్తులు కఠినమైన వ్రత దీక్షను పాటిస్తూ, 41 రోజుల పాటు నియమ నిష్టలతో అయ్యప్ప స్వామిని ఆరాధిస్తారు.

**ప్రధాన ఆకర్షణగా స్వామి తిరువాభరణ ఊరేగింపు..**

మకర జ్యోతి రోజున పందళం మహారాజుల మహల్ నుంచి మూడు పెట్టెల్లో పవిత్ర తిరువాభరణాలు శబరిమలకి తీసుకువస్తారు. ఆ రోజు సాయంత్రం అయ్యప్ప స్వామికి తిరువాభరణ అలంకారం చేస్తారు. అనతరం దీపారాధన నిర్వహిస్తారు. ఇక ఈ రోజు పొన్నంబలమేడులో మకర జ్యోతి మూడు సార్లు దర్శనం ఇస్తుంది.

మకర జ్యోతి దర్శనం కనబడే ప్రదేశాలు

సన్నిధానం పాండితావళం మాలికాపురం ప్రాంతం అట్టతోడు నీలిమల పుల్మేడు శరణ్ గుత్తి మరకూట్టం

**భక్తులకు సూచనలు..**

మకర జ్యోతి దర్శనం కోసం వెళ్లే భక్తులు ముందుగానే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. అలాగే భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకుని, అధికారుల సూచనలను పాటించాలి. చివరగా ఈ మకర జ్యోతి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం తోపాటు అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులను పొందే గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. కొత్త ఏడాదిలో ఈ పవిత్ర క్షణాన్ని దర్శించేందుకు భక్తులంతా సిద్ధంగా ఉండాలి. కాగా, భక్తులకు జనవరి 19, 2026 రాత్రి 9 గంటల వరకు దర్శనానికి అవకాశం ఉంటుంది. జనవరి 20, 2026 శబరిమల ఆలయాన్ని తిరిగి మూసివేస్తామని దేవస్వం బోర్డు పేర్కొంది.

# 'మరి మహాయుతి కూటమిలో ఎందుకు?'
# అజిత్‌పవార్‌కు సంజయ్ రౌత్ ప్రశ్న

పుణె, పింప్రి చించ్వాడ్ లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్రలో పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు మొదలయ్యాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న అజిత్‌పవార్.. పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అవినీతి జరిగిందని శుక్రవారం ఆరోపించారు. అయితే ఆ మున్సిపల్ కార్పోరేషన్‌లో బీజేపీ పాలకవర్గమే ఉంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలో అజిత్ పవార్ పార్టీ కూడా భాగస్వామిగా ఉంది. ఈ నేపథ్యంలో దీనిపై ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ నాయకుడు సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ అవినీతి చేసిందని ఆరోపిస్తూ.. ఆ పార్టీతో కలిసి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం ఎందుకని రౌత్ ప్రశ్నించారు. అజిత్ పవార్ వర్గం ఎన్సీపీని శరద్‌పవార్ వర్గం ఎన్సీపీలో విలీనం చేయాలని అన్నారు. రెండు వర్గాలు కలిసిపోయి పుణె, పింప్రిచించ్వాడ్ లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. కాగా అజిత్ పవార్ 2023లో తన చిన్నాన్న నేతృత్వంలోని ఎన్సీపీని చీల్చారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పార్టీని చీల్చి బీజేపీ నేతృత్వంలోని అధికార కూటమిలో కలిశారు. ఈ క్రమంలో అజిత్ పవార్ బీజేపీని విమర్శించడంపై సంజయ్ రౌత్ పైవిధంగా స్పందించారు.



## వంద కోట్ల స్కామ్..
## మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ



పశ్చిమ బెంగాల్ లో అధికార టీఎంసీపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. మమతా బెనర్జీ ప్రభుత్వం రూ.100 కోట్ల స్కాంకు పాల్పడిందని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాలో వరద బాధితులకు అందించాల్సిన సాయంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాల్ని బీజేపీ వెల్లడించింది. కోల్ కతా హైకోర్టుకు కాగ్ సమర్పించిన 700 పేజీల నివేదిక ఆధారంగా బీజేపీ ఈ ఆరోపణలు చేసింది. వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శించింది. బీజేపీ చెబుతున్న కాగ్ నివేదిక ప్రకారం.. 6,965 మంది బాధితులు అనేకసార్లు వరద సాయం పేరిట నగదు పొందారు. కొందరి బ్యాంకు అకౌంట్లలోకి రెండు నుంచి 42 సార్లు వరద సాయం డబ్బులు క్రెడిట్ అయ్యాయి. అసలు నష్టమే జరగని కొన్ని నిర్మాణాల మరమ్మతులకు రూ.7.5 కోట్లు చెల్లించారు. ప్రభుత్వ వేతనాలు పొందుతున్న వారికి కూడా సాయం అందింది. వరద సాయం కోసం దరఖాస్తే చేయని మరికొందరికి కూడా డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయి. టీఎంసీతో సంబంధం ఉన్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దీని ద్వారా లబ్ధి పొందారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిగితే నిజాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతో దీనికి సంబంధించి పత్రాలు మాయం చేస్తున్నారని బీజేపీ అంటోంది. మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూటీ చేస్తోందని బీజేపీ విమర్శించింది. టీఎంసీ దీనికి సమాధానం చెప్పాలని, ఈ ఏడాది మమతను బెంగాల్ ప్రజలు ఇంటికి పంపిస్తారని కూడా బీజేపీ విమర్శించింది.

## దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్య ఎక్కడున్నారో తెలియడంలేదు

వెనెజులాలో తీవ్ర ఉద్రిక్తత, అనిశ్చితి నెలకొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాలపై అమెరికా సైన్యం శనివారం తెల్లవారుజామున దాడులు జరిపిన అనంతరం, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్ ఆచూకీ తెలియడం లేదని ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ సంచలన ప్రకటన చేశారు.



మదురో దంపతులు బతికే ఉన్నారో లేదో చెప్పాలని, వారిని తమకు చూపించాలని ఆమె అమెరికా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనెజులానా డి టెలివిజన్‌కు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్థానిక పత్రిక 'ఎల్ నేషనల్' వెల్లడించింది. దేశాన్ని రక్షించుకోవడానికి ప్రజలు, సైన్యం కలిసికట్టుగా ముందుకు రావాలని రోడ్రిగ్జ్ పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా బలగాలు విజయవంతంగా పట్టుకున్నాయని, వారిని దేశం నుంచి తరలించామని తెలిపారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. అమెరికా చట్ట అమలు సంస్థల సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించామని, మరిన్ని వివరాలను మార్-ఎ-లాగోలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు జరిగే మీడియా సమావేశంలో వెల్లడిస్తానని చెప్పారు. శనివారం తెల్లవారుజామున వెనెజులా రాజధాని కారకాస్‌తో పాటు మిరాండా, అరాగ్వా, లా గైరా ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. చినూక్ హెలికాప్టర్లు, ఇతర ప్రత్యేక దళాలతో అమెరికా సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఫాక్స్ న్యూస్ వర్గాలను ఉటంకిస్తూ 'ఎల్ నేషనల్' పేర్కొంది. అమెరికా సైన్యానికి చెందిన అత్యంత కీలకమైన 'డెల్టా ఫోర్స్' యూనిట్ ఈ దాడిలో పాల్గొని మదురోను బంధించినట్లు అమెరికన్ మీడియా కథనాలు ప్రసారం చేసింది. గత కొన్ని నెలలుగా వెనెజులా తీరంలో అమెరికా తన సైనిక కార్యకలాపాలను పెంచిందని, మదురో పదవి నుంచి తప్పుకోవాలని వైట్‌హౌస్ తీవ్రంగా ఒత్తిడి చేస్తోందని స్థానిక మీడియా గుర్తుచేసింది. ఈ సైనిక దాడికి ట్రంప్ కొద్ది రోజుల క్రితమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు కథనాలు వస్తున్నాయి.



## బీజేపీకి చెక్.. కాంగ్రెస్ పార్టీతో విజయ్ పొత్తు?

తమిళ స్టార్ హీరో విజయ్ స్థాపించిన టీవీకే (తమిళగ వెట్రి కళగం) పార్టీ ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయబోతుంది. ఈ నేపథ్యంలో టీవీకే ఒంటరిగా పోటీచేస్తుందా లేక మరో పార్టీతో పొత్తు పెట్టుకుంటుందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం టీవీకే.. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు అని చెప్పారు. రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని, మత తత్వానికి వ్యతిరేకమని తెలిపారు. అందుకే రెండు పార్టీలు సహజ భాగస్వాములని, తమ అధినేత విజయ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులని కూడా గెరాల్డ్ అన్నారు. అయితే, రెండు పార్టీలు కలిసి పనిచేసే విషయంలో కొన్ని సమస్యలున్నాయని, ముఖ్యంగా తమిళనాడు కాంగ్రెస్ విభాగంతో ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. "భవిష్యత్ లో టీవీకే, కాంగ్రెస్ కలిసి పనిచేయొచ్చు. అయితే, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై టీవీకేతో చర్చించేందుకు అడ్డు పడుతుండొచ్చు" అని గెరాల్డ్ అభిప్రాయపడ్డారు. కాగా, రెండు పార్టీల పొత్తు గురించి ఇటీవల ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన టీవీకే సమావేశానికి కొందరు కాంగ్రెస్ నేతలు కూడా హాజరవ్వడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చినట్లైంది. ఒకవేళ టీవీకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే బీజేపీ వ్యతిరేక ఓటు

# కేటీఆర్‌ను కాదని..

**హైదరాబాద్ :** తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరఫున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు. తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది.హరీష్ రావు



ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్ రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్ రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్ రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

# మున్సిపల్స్‌లో కాంగ్రెస్ పాచికలు

**హైదరాబాద్ :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ.. గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో.. ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు.. ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి 1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది.2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025 అక్టోబర్ 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను అనుసరించి.. పురపాలకాలు, నగర పాలకాలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు.. ఇతర కార్పొరేషన్లు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమయ్యాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో ఉన్న 124 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్



హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి ఫిబ్రవరి వరకు గడువు ఉంది. ఖమ్మం, వరంగల్ నగర పాలకాలు, నకిరేకల్, జడ్చర్ల, అచ్చంపేట, సిద్దిపేట, కొత్తూరు వంటి మున్సిపాలిటీలకు ఫిబ్రవరి వరకు పాలకవర్గాలకు గడువు ఉంది.పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందువల్లే ఆయా పురపాలకాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. కీలకమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. మరోవైపు గులాబీ పార్టీ కూడా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.. ఇక పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ తన స్థాయికి తగ్గట్టుగా ఫలితాలు అందుకోలేకపోయినప్పటికీ.. పురపాలకాలలో సత్తా చూపించాలని భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించింది. అయితే ఈసారి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత విస్తరించిన నేపథ్యంలో. మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి నాయకులు భావిస్తున్నారు.

# 60 మార్కులకే ఇంటర్ మ్యాథ్స్

**హైదరాబాద్ :** మన సమాజంలో చాలా మంది విద్యార్థులుకు లెక్కల సబ్జెక్ట్ అంటేనే భయం. చదవకుండానే... అర్థం చేసుకోకుండానే ఫెయిల్ అవుతామని భయపడతారు. ప్రతి ఏటా పది, ఇంటర్ తరగతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతోంది కూడా మ్యాథ్స్ సబ్జెక్ట్‌లోనే. మ్యాథ్స్ పరీక్ష అంటేనే మరీ ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు భయంతో వణికిపోతుంటారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు కేవలం 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష నిర్వహించబోతున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు కాబోతుంది.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు... విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, భారాన్ని తగ్గించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాథమెటిక్స్ పరీక్షా సిలబస్, విధానంలోనూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఈ విధానం మారనుంది. మ్యాథ్స్ పరీక్ష కోసం... సీబీఎస్ఈ (అబాఇ) మాదిరి మన దగ్గర కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది.ప్రస్తుతం ఇంటర్‌లో మ్యాథ్స్?ఏ, మ్యాథ్స్?బీ రెండు పేపర్లకు చెరో 75 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మాత్రం తెలంగాణలో ఇంటర్ మ్యాథ్స్



పరీక్ష కేవలం 60 మార్కులకే జరగనుంది. ఇది కూడా థియరీ పార్ట్. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో ఈ 15 మార్కులు వేస్తారు.దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ , ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు.అలానే ఇంటర్ పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లో కూడా భారీ మార్పులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఎక్కువ మంది విద్యార్థులు... మ్యాథ్స్ బీలోనే ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు... మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం (2026?27) నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

## అసెంబ్లీలో రండి.. తేల్చుకుందాం

-మొదటిపేజీ తరువాయి

చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

## బల్దియా పీఠం మనదే!

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నాయి.

అధికార కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెజార్టీ బల్దియాల్లో జెండా ఎగురవేసేందుకు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులపైనే ఈ బాధ్యతలు మోపాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పార్టీ బాధ్యులను సమన్వయం చేసుకొని పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు అవసరమైన కసరత్తు చేపట్టాలని రెండు రోజుల కిందట పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డీసీసీలకు ఆదేశాలు జారీచేశారు. ఈ ఎన్నికల ఫలితాలను డీసీసీల పనితీరుకు ప్రామాణికంగా తీసుకుంటామని వెల్లడించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ముఖ్య నేత హరీశ్‌రావు బల్దియా ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అత్యధికంగా ఐదు పురపాలికలున్నాయి. వీటిలో గెలుపొంది సత్తా చాటేందుకు అవసరమైన ఏర్పాట్లు మొదలుపెట్టారు. బలమైన నేతలకు క్షేత్రస్థాయిలో పని చేసుకోవాలని సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఇందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

బీజేపీ సైతం అన్ని పురపాలికల్లో పోటీ చేసి మెజార్టీ కౌన్సిలర్లు గెలిపించేందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది.

**మూడు జిల్లాలో ఓటర్ల సంఖ్య :**

సంగారెడ్డి జిల్లాలో 11 పురపాలికలు, 256 వార్డులు, 3,54,167 ఓటర్లు ఉన్నారు.

సిద్దిపేట జిల్లాలో 4 పురపాలికలు, 72 వార్డులు, 1,01,090 ఓటర్లు ఉన్నారు.

మెదక్ జిల్లాలో 4 పురపాలికలు, 75 వార్డులు, 87,615 ఓటర్లు ఉన్నారు.

జనవరి మూడో వారం నాటికి సిద్దంగా : రాష్ట్రంలో కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఆ పంచాయతీ ఎన్నికల ఫలితాలతో అధికార పార్టీ కాంగ్రెస్ ఉత్సాహంగా ఉంది. ఇదే దూకుడుతో రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. విద్యార్థులకు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపు అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తోంది. జనవరి మూడో వారం నాటికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సూచించినట్లు సమాచారం. సర్కారు సూచనల మేరకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు సైతం మొదలుపెట్టారు.

**20వ తేదీలోగా నోటిఫికేషన్**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ సిద్ధమైంది. ఈ నెల 11 లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలుపెట్టాయి. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది. ఈ నెల 10న తుది జాబితా వెలువరిస్తుంది. దీంతో ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఒకవేళ సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా కుదరకపోతే 20న విడుదల చేస్తారు. ఇందుకు అనుగుణంగా, మిగతా ప్రక్రియ సజావుగా సాగేలా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సిద్ధమవుతోంది.

## తెలంగాణ నుంచే ఇవన్నీ నేర్చుకున్నాను..

-మొదటిపేజీ తరువాయి

తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు.

**పాలసీ ప్రకారమే పోరాటం**

అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు.

**జనసైనికులు ముందుండాలి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

## తప్పుడు చరిత్ర రాసే ప్రయత్నంలో కేంద్రం

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచం గర్వించదగిన త్యాగశీలి. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. కేంద్రం.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ, దేశ స్వాతంత్రం కోసం 12 ఏళ్ళు జైలు జీవితం గడిపిన నెహ్రూలను మరిపించే ప్రయత్నం చేస్తుంది. దేశంలో వలసల నివారణ కోసం సోనియా గాంధీ తీసుకువచ్చిన గొప్ప చట్టం ఇది. పేదలకు ఉపాధి హక్కును కల్పించి జీవనోపాధిని కల్పించింది. 20 ఏళ్లుగా కోట్ల మంది ఆకలి తీర్చిన చట్టం ఇది. ఉపాధి హామీ పనుల్లో 90 శాతం మంది లబ్ధిదారుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారు. 62 శాతం మంది మహిళలు లబ్ది పొందారు. పేదలకు ఆపన్న హస్తంలా నిలిచిన ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ వస్తుంది. ఒక తెలంగాణలోనే గత ఏడాది 6 కోట్ల విలువైన పని దినాలు తగ్గించారు. పేదల పొట్ట కొట్టి కార్పోరేట్ శక్తులను పెంచి పోషించడమే బీజేపీ విధానం. పెట్రోల్, డీజిల్ రేటు మూడింతలు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్ క్రూడాయిల్ ధరలు తగ్గినా.. దేశంలో రేటు పెరుగుతుంది. కేంద్ర ఆర్థిక విధానాల వల్ల రాష్ట్రాల ఆదాయ వనరులు తగ్గాయి. ఇది చాలదు అన్నట్లు ఉపాధి హామీ నిధుల్లో 40 శాతం భారం వేయడం అన్యాయం. కేంద్రం చర్యల వల్ల ఒక్క తెలంగాణ మీదే 1800 కోట్ల అదనపు భారం పడుతుంది' అని కామెంట్స్ చేశారు.

## ఖమ్మం జిల్లాలో కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు,

### 40 మందికి పైగా విద్యార్థులకు గాయాలు

**ఖమ్మం :** పెనుబల్లి మండలం గణేష్‌పాడు గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు 100 మంది విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా విద్యార్థులు గాయపడగా, పలువురికి తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం.వేంసూరు మండలం మద్దులగూడెంలో ఉన్న వివేకానంద విద్యాలయం నుంచి విద్యార్థులతో బయల్దేరిన ఈ స్కూల్ బస్సు.. గణేష్‌పాడు, ఎల్ఎస్ బంజర్, కెఎం బంజర్, మర్లకుంట, ముత్తుగూడెం గ్రామాలకు చెందిన విద్యార్థులను వారి ఇళ్లకు దింపుతూ వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, గణేష్‌పాడు గ్రామ శివారులోకి రాగానే డ్రైవర్ బస్సును అతి వేగంగా నడపడంతో వాహనం నియంత్రణ కోల్పోయి కాలువలోకి పల్టీ కొట్టింది.ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో అరుపులు, కేకలు వినిపించడంతో చుట్టుపక్కల గ్రామస్తులు సంఘటనా స్థలానికి పరుగులు తీశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎఓ బంజార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అక్కడికి చేరుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను స్థానికుల సహకారంతో బయటకు తీసి అంబులెన్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా పెనుబల్లి, అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# తరతరాల చీకటిని తరిమి వెలుతుర్రై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**సామాన్యుడి అస్త్రం జనగామ** మహిళ హక్కులే మానవహక్కులని నినదించి సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా రచయితగా సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం – సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకం. సావిత్రిబాయి పూలే జన్మదినం ఐన జనవరి03ను ప్రభుత్వం 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించాలి సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధం. సావిత్రిభాయి పూలే ఆశయ స్వప్నాల్ని నెరవేరుస్తాం భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేస్తాం. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. వివరణ:- అజ్ఞానపుటంచుల్లో మగ్గుతున్న భారత సమాజంలో తరాల తరాల చీకటిని తరిమి వెలివాడల్లో వెలుతుర్రై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. సావిత్రి బాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి , వి హెచ్ పి ఎస్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి ఎమ్మెర్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి, మహిళా వెనుకబాటుకు విద్యలేకపోవడమే కారణమని గ్రహించి, విద్యావ్యాప్తికి అజన్మాంతం కృషి చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే ని కొనియాడారు. మహిళ హక్కులే మానవహక్కులని నినదించి సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలని అన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకమని తన భర్త జ్యోతిరావు పూలే కి తోడుగా పాఠశాలలను ప్రారంభిస్తూ విద్యావ్యాప్తి కోసం కృషిచేస్తూ సత్యశోధక్ సమాజాన్ని నిర్మించి సామాజిక సాంఘీక దూరచారాలను నిర్మూలించి మన బ్రతుకుల కోసం ఉద్యమించిన క్రాంతి రేఖ అన్నారు.. అలాంటి మహనీయురాలికి సరైన గౌరవం ప్రభుత్వాలు ఇవ్వకపోవడం బాధాకరమని మండిపడ్డారు. సావిత్రిబాయి పూలే జన్మదినమే నిజమైన ఉపాధ్యాయ దినోత్సవమని అందుకు పాలకులు తక్షణమే స్పందించి జనవరి 03 ఆమె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సావిత్రి బాయి త్యాగం నడిపిన పోరాటం భావి తరాలకు తెలిసేలా కృషిచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జయంతి,



వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని కోరారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటే సహించేది లేదని, విద్యావ్యాప్తి కోసం, వారి ఆశయ స్వప్నాలను సాకారం చేసి, అసమానతలు లేని నూతన సమసమాజ నిర్మాణం కోసం సామాజిక పరివర్తకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో శ్రమిస్తామని, అన్ని వర్గాలను ఏకం చేసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎం ఎస్ పి నాయకులు పాకాల కుమారస్వామి మాదిగ, కంతి చరణ్ మాదిగ, మేడ సుధాకర్, పండ్ల బాలనర్సయ్య, జీడిగల్ల విజయ్, బోట్ల యాకుబ్, కృష్ణమూర్తి, రఘు, అనిల్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి





**సామాన్యుడి అస్త్రం జనగామ** బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవం జనగామ చౌరస్తాలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి మాట్లాడుతూ భారతదేశ గొప్ప సంఘసంస్కర్త మహిళల కోసం నిరంతరం పోరాటం చేసి బాలికల కోసం మొట్టమొదట పాఠశాలలు స్థాపించి స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి ఉపాధ్యాయురాలు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని అన్నారు

## పంట పొలాల నడుమ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించిన రైతు బైసా శ్రీనివాస్, రజిత



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** "రైతే రాజు జై జవాన్ జై కిసాన్, నినాదాలు మార్మోగుతుండగా, పంట పొలాల నడుమ రైతు బైసా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. ప్రకృతితో మమేకమై, రైతుల శ్రమకు గౌరవం తెలియజేస్తూ నిర్వహించిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే "రైతే రాజు" అనే నినాదం నినదిస్తున్నప్పటికీ, వాస్తవంగా రైతు ఎన్నటికీ రాజు కాలేదన్న చేదు నిజాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేశారు. శ్రమకు తగిన ఫలితం ఉన్నా లేకపోయినా, తన బతుకు మనుగడ కోసం శాయశక్తులా కష్టపడుతూ జీవనం కొనసాగించేవాడే రైతు అని పేర్కొన్నారు

## నిరంతర చైతన్య శీలిబి దార్శనికుడు ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య



దివంగత ప్రొ.తాటికొండ వెంకటరాజయ్య



వ్యాసకర్త డాక్టర్ వేముల సదానందం

**సామాన్యుడి అస్త్రం జనగామ** ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి. తన స్వగ్రామం అంకుషాపూర్, తరిగొప్పుల మండలం జనగామ జిల్లా నుంచి అంచలంచలుగా ఎదిగి అతి తక్కువ కాలంలోనే ఎంతో ఖ్యాతిని సంపాదించుకున్నారు. అనేక పట్టాలు పొంది ఆయన నిత్య విద్యార్థి అని నిరూపించుకున్నారు. తాను చదువుకునే రోజుల్లోనే ప్రతిచోట నాయకుడి గానే ఉండటం ఆయనలోని నాయకత్వ లక్షణాలకు ప్రతీకగా చెప్పవచ్చు. ఒక జూనియర్ అసిస్టెంట్ గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని మొదలు పెట్టి క్రమక్రమంగా పదోన్నతులు పొంది ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు ప్రొఫెసర్ గా ప్రతి స్థాయిలో తనదైన ముద్రను వేసుకున్నారు. ముఖ్యంగా బీసీ వాదాన్ని నిలబెట్టడానికి ఆయన చేసిన కృషి అజరామరం. బీసీ హక్కుల కోసం బీసీ వాదాన్ని తన నరనరానా నింపుకొని అనేకమంది ప్రముఖ బీసీ ఉద్యమ నాయకులతో కలిసి తాను చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం ఉండాలనే ఏకైక తలంపుతో ఎమ్మెల్యేగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కూడా పోటీ చేశారు. సామాజిక స్పృహ కలిగి ప్రతి వ్యక్తిలో సామాజిక చైతన్యాన్ని రగిలించడంలో ఆయనకు ఆయనే సాటి. ఉస్మానియా యూనివర్సిటీలో సీఈఎల్టి (సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ ట్రైనింగ్) ఫౌండర్ డైరెక్టర్ గా విశేషమైన సేవలు అందించారు. తన జీవన గమనంలో ఉద్యోగరీత్యా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రతి గ్రామీణ పేద విద్యార్థులో ఇంగ్లీష్ భాష పట్ల మమకారాన్ని పెంచడంలో, అదే విధంగా వ్యక్తి విలువల పట్ల చైతన్యాన్ని నింపడంలో చివరి వరకు నిరంతర ప్రయత్నం చేశారు. వ్యక్తిత్వ వికాసం పట్ల ఆయన దృష్టి చాలా స్పష్టంగా విశాల దృక్పథంతో ఉండేది. "ఇంగ్లీష్ ఇస్ ఫర్ వెల్త్, యోగా ఇస్ ఫర్ హెల్త్" అను తన నినాదాన్ని నిరంతరం వ్యాప్తి చేస్తూ భారతీయ సాంప్రదాయ విధానమైన యోగా ప్రక్రియను తన జీవితంలో భాగస్వామ్యం చేసుకొని పలు దేశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలు ఇచ్చి మన భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారు. అన్యాయం పట్ల రాజీ పడని మనస్తత్వంతో తన ఉద్యోగ జీవితంలో విరమణ తర్వాత ఏ రోజు కూడా ఇంటికి, కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా ఇంగ్లీషు, యోగాకు సంబంధించి మన రాష్ట్రంలోని దాదాపు ప్రతి జిల్లాల్లోనూ వందల ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేకించి గ్రామీణ పాఠశాలల్లో చదివే పిల్లలకు సరియైన విద్య అందాలని వారు పలు రంగాలలో వికాసం చెందాలని కలలు కనే వారు. అందుకు తనదైన కృషి చేసేవారు. ఉద్యమం, సాహసం, ధైర్యం బుద్ధి, శక్తి, పరాక్రమా షడేతే యత్ర వర్తంతే తత్ర దేవ సహాయాకా అని పెద్దలు చెప్పినట్టుగా ఈ అన్ని గుణాలు ఆయనలో ఉండేవి. ఉద్యమ స్ఫూర్తి, పోరాటం పట్టుదల లతో పాటు విస్తృతమైన జ్ఞాన సంపద, ఆధ్యాత్మిక కోణం ఆయనను మరింత ముందుకు తీసుకువెళ్లింది. "అరబిందో ఫిలాసఫీబి ప్రభావం" అనే అంశంపై విస్తృత పరిశోధన చేసి పిహెచ్.డి పట్టాను పొందారు. అరబిందో తాత్విక ఆలోచనను సమాజంలో వ్యాపింప చేయడానికి విశేష ప్రయత్నం చేశారు. పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే గాక ప్రైవేట్ ఇంజనీరింగ్ తదితర ప్రొఫెషనల్ కళాశాలలో అనేక మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. వయసు పెరుగుతున్నప్పటికీ ఏ రోజూ కూడా అలసటగా కనిపించేవారు కాదు. ప్రతి సందర్భంలో కూడా నిండైన ఆత్మవిశ్వాసం ఆయనలో తొణికిసలాడేది. ఎప్పుడు చురుకుగా ఉండే ఆయన ప్రతిభను చూస్తే ఎంతో ఆశ్చర్యంగా అనిపిస్తుంది. జీవిత చరమాంకంలో సామాజిక కోణం నుంచి పూర్తి ఆధ్యాత్మిక చింతన వైపు మరలుతున్న తరుణంలోనే ప్రకృతి వైద్యం పట్ల కూడా తాను మమకారాన్ని పెంచుకొని, ఆ వైద్యం పట్ల లోతైన పరిశీలన, విశ్లేషణ చేశారు. ఆయనలోని సాహిత్య పిపాస మరో ముఖ్యమైన అంశం. కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో రెండు సంవత్సరాల క్రితం జరిగిన కవి, గాయక సమ్మేళన కార్యక్రమంలో తాను పుట్టిన గడ్డ అయిన జనగామ జిల్లాలోని కవులు అందరి సామాజిక అంశాల కవితలతో ఒక చక్కటి సంకలనం తీసుకురావాలనే ఆలోచనకు అంకురార్పణ చేశారు. ఆ సంకలనానికి జనగాం తపన అను పేరు పెట్టాలని వారు ఆనాడు వేదికపైన ప్రకటించి నిర్ణయించారు. దానికి "కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ" ప్రధాన భూమిక పోషించింది. ఆ సంకలనం మంచి ప్రామాణిక పుస్తకంగా వెలువరించాలని ఆయన ఎంతో తపన పడ్డారు. ఆ సంకలనంలో జనగామకు చెందిన 71 మంది కవులు, వివిధ సామాజిక అంశాలతో 100 కవితలు రాయడం జనగామ జిల్లా సాహిత్య చరిత్రలో విశేషంగా చెప్పవచ్చు. జనగాం తపన" పేరుతో వెలువడుతున్న సంకలనం ముద్రణ చివరి దశకు వచ్చి పుస్తక ఆవిష్కరణ తమ చేతుల మీదుగా జరగాల్సిన సమయంలో ఆయన మన మధ్య లేకపోడ

## అతివేగం కారు ఢీకొని మేకల కాపరి తీవ్ర గాయాలు

కుడికాలు విరగడం జమ్మికుంట పోలీస్ కేసు నమోదు

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామ పరిధిలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఓ మేకల కాపరి తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల కథనం ప్రకారం.. శాయంపేట గ్రామానికి చెందిన మడికొండ రాజేశ్వరరావు (తండ్రి: వెంకటరావు) తేదీ 03-01-2026 రోజున సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో రోడ్డు పక్కన మేకలను మేపుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో శాయంపేట చర్చి సమీపంలో ఎదురుగా నుంచి వచ్చిన టూ 02 ఖీజు 6273 నంబర్ గల కారు అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేశ్వరరావుకు కుడికాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ వివరాలను తెలుసుకున్న పోలీసులు, అతడిని గంగాధరి మహేందర్ (తండ్రి: మల్లయ్య), ఎలబోతారం గ్రామంకు చెందినవాడిగా గుర్తించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## టీఆర్పీ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులుగా మంద దిలీప్



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ: తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థాపించిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాపై నమ్మకంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ జనగామ జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు నాకు అప్పగించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత శ్రీ తీన్మార్ మల్లన్న కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సుదగాని హరిశంకర్ గౌడ్, మదం రజినీ కుమార్ కు, యూత్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి వీరమల్ల అనిల్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ కు మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శులకు, పార్టీ ముఖ్య నాయకులకు నా ఎన్నికకు సహకరించిన మిత్రులకు అందరికి పేరు పేరు నా నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తూ వారు మాట్లాడుతూ యువతను సంఘటితం చేస్తూ , పేదలు నిరుద్యోగులు అన్నగారిన వర్గాల సమస్యలపై ఉద్య మాత్మకంగా పోరాడుతానని చెప్పారు. మల్లన్న అడుగుజాడలో నడుచుకుంటూ గడప గడపకు పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, తెలంగాణలో యువతను ముందుండి నడిపిస్తానని తెలిపారు

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి లో అరటి పండ్లు పంపిణీ

సూర అక్షయ పుట్టినరోజు సందర్భంగా



**సామాన్యుడి అస్త్రం జనగామ** సూర అక్షయ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగభీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సురా అక్షయ కి అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు ఉండడానికి నీడ కట్టుకోవడానికి బట్ట తినడానికి ఆహారం నిత్యవసర సరుకులు అందించి మీ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రతి ఒక్కరు ప్రజలు యువత ఒకే వేదికను ఏర్పాటు చేసుకొని నిరాశ్రయులకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, వైష్ణవి, కొయ్యడ విశ్వ, బింగి నరసింహులు,గాజులపాటి మోక్షజ్ఞ,ఎండి యాకూబ్ ఎండి అఫ్రోజు, ఏలూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ప్రాణాలు లెక్కలేనా..?

పాడేరు కింద బజారులో ఓపెన్ త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఇది ఒక సాధారణ విద్యుత్ సమస్య కాదు ఇది ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న వ్యవస్థ వైఫల్యం. అల్లూరి జిల్లా పాడేరు కింద బజారు ప్రాంతంలో, ఫిష్ మార్కెట్ సమీపంలో అబ్దుల్లా చికెన్ షాప్ పక్కన ఉన్న త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేకుండా ఓపెన్‌గా విద్యుత్ సరఫరాతో కొనసాగుతుండటం ప్రజల్లో భయాందోళనలు రేపుతోంది. ఈ మార్గం నిత్యం జనసంద్రంతో కిటకిటలాడే ప్రాంతం. ఒకవైపు రైస్ పిండి మిల్లులు, మరోవైపు చేపల బజారు, చికెన్ షాపులు, మటన్ దుకాణాలు ఉండటంతో ప్రతి నిమిషం వందలాది మంది ఇదే దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. స్కూల్ పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎవ్వరూ మినహాయింపు కాదు. "ఒక్క తప్పిదం అనివార్య మరణం" ఈ ట్రాన్స్‌ఫార్మర్ త్రీ ఫేజ్ కావడంతో నిత్యం అధిక వోల్టేజ్ విద్యుత్ ప్రవహిస్తుంది. పొరపాటున ఎవరి చేయి తగిలినా, తడిచిన వాతావరణంలో సమీపంలోకి వెళ్లినా క్షణాల్లో వ్యవధిలోనే ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదం ఉంది. ఇది ఊహ కాదుడ ఇది వాస్తవండ అయినా అధికారులకు కనిపించడం లేదా? "ఏదైనా జరిగితేనే కదులుతారా?" స్థానికుల మాటల్లోనే కాదు కొన్నేళ్లుగా ఇదే ప్రమాదకర పరిస్థితి కొనసాగుతోంది. పలుమార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. "మృతదేహం పడితేనే చర్యలు తీసుకుంటారా?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యత ఎవరిది? రద్దీగా ఉండే బజారులో, ఆహార దుకాణాల మధ్య ఈ స్థాయిలో నిర్లక్ష్యం విద్యుత్ శాఖ వైఫల్యమా? స్థానిక పాలన నిర్లక్ష్యమా? లేక ప్రజల ప్రాణాలపై ఉన్న నిరాసక్తతా? ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? అన్న ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. ప్రజల డిమాండ్ ఇప్పుడే చర్యలు ప్రజల ప్రాణాలు రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదే. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌కు పూర్తి రక్షణ కవచం ఏర్పాటు చేయాలి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అవసరమైతే ట్రాన్స్‌ఫార్మర్‌ను భద్రమైన ప్రాంతానికి మార్చాలి అని కింద బజారు ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. లిలిప్రమాదం జరిగాక స్పందన కాదు ప్రమాదం జరగకుండా చర్యే నిజమైన పాలన.లిలి ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా? లేదా విషాదం తరువాతే కళ్లు తెరుస్తారా? అన్నది ప్రజలు ఎదురుచూస్తున్న ప్రశ్న.

# మహిళా విద్యా శక్తికి ఘన నివాళి

**జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా**

**అల్లంపుట్టులో మహిళా ఉపాధ్యాయుల సామూహిక సన్మానం**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని అల్లంపుట్టు క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగానికి సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సామూహికంగా సన్మానించి గౌరవించారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన క్రాంతిబాయి సావిత్రీబాయి పూలే ఆశయాలను స్మరిస్తూ, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాల్లో పోషిస్తున్న కీలక పాత్రను వక్తలు ప్రశంసించారు. ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వెలుగులు నింపడంలో మహిళా ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అల్లంపుట్టు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సంప్రదాయ కోలాటం నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక ప్రతిభను వెలికి తీసేలా ఈ కార్యక్రమాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు తామరి, సూరిబాబు,



అల్లంపుట్టు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా ఉపాధ్యాయుల సేవలకు కృతజ్ఞతగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం విద్యా వర్గాల్లో హర్షాతిరేకాలను వ్యక్తం చేసింది. మహిళా కృషికి ఇది గౌరవం సావిత్రీబాయి ఆశయాలకు ఇది సజీవ నిదర్శనం

## బురద నీళ్లే దిక్కు

**దిగు సోనాభ గ్రామ ప్రజల దాహార్తి!లి**

**80 కుటుంబాలకు తాగునీటి కష్టాలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు**

**మంచి నీటి సౌకర్యం కల్పించాలి : కాంగ్రెస్ నాయకురాలు నోగిలి చంద్రకళ డిమాండ్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పైనంపాడు పంచాయతీ పరిధిలోని దిగు సోనాభ గ్రామం తాగునీటి సమస్యతో అల్లాడుతోంది. గ్రామంలో శుద్ధమైన తాగునీటి వసతి లేక, ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో బురద కలిసిన నీటిని తాగుతూ జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో సుమారు 80 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురద నీటిని వినియోగించడంతో చిన్నపిల్లలు, వృద్ధులు సహా అనేక మంది జ్వరం, చర్మవ్యాధులు, కడుపునొప్పులు వంటి రోగాలకు గురవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రాణాలపైకి తెచ్చిన నీటి కొరత తాగునీటే జీవనాధారం అయినప్పటికీ, దిగు సోనాభ గ్రామ ప్రజలకు అది దొరకని పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఉన్న నీటి మూలాలు కలుషితమై, వాడటానికి అనర్హంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి నోగిలి చంద్రకళ ఈ సమస్యపై కాంగ్రెస్ నాయకురాలు నోగిలి చంద్రకళ స్పందిస్తూ, గ్రామ ప్రజలకు తక్షణమే శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లోని గ్రామాలను ఇలా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని, తాగునీటి సమస్య పరిష్కారం కాకపోతే ప్రజారోగ్య సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి డిగు సోనాభ గ్రామంలో బోర్‌వెల్స్, పైపులైన్లు లేదా శుద్ధి చేసిన తాగునీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మంచి నీళ్లతో ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. తాగునీరు హక్కు అది దానం కాదు ప్రభుత్వ బాధ్యత!

## జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు కోరపల్లి విద్యార్థిని




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** నారాయణపేట జిల్లా మినీ స్టేడియంలో డిసెంబర్ 27 నుంచి 29 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని ఖ-14 బాలికల హ్యాండ్‌బాల్ పోటీలులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోరపల్లి విద్యార్థిని పింగళి అక్షర (7వ తరగతి) అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో ఆమె ప్రదర్శించిన ఆటతీరు ఎంపిక కమిటీని విశేషంగా ఆకట్టుకోవడంతో, అక్షర తేదీ 05-01-2025 నుంచి 09-01-2025 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని చిత్తూరుగర్‌లో జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొననుంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అక్షర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై జమ్మికుంట మండల విద్యాశాఖాధికారి (వీజూా) హేమలత గారు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ బండారి రజిత, కోరపల్లి గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉపసర్పంచ్ రాజు యాదవ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

## హుకుంపేట సంతలో పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు

**హుకుంపేటలో నడి రోడ్డుపై ప్రజాభద్రతకు పెద్దపీటలి**

**హుకుంపేట సి ఐ, సన్యాసినాయు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** జనసంచారం అత్యధికంగా ఉండే హుకుంపేట శనివారం సంతలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో నడి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. హుకుంపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు స్పష్టమైన ఆదేశాల మేరకు, స్థానిక ఎస్ఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. శనివారం సంత సందర్భంగా భారీగా వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించే నేపథ్యంలో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ఈ భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించారా లేదా, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి కీలక అంశాలను పోలీసులు పరిశీలించారు. నిబంధనలు అతిక్రమించిన



వాహనదారులకు చట్టపరమైన హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, భవిష్యత్తులో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "ప్రజల భద్రతే మా ప్రధాన బాధ్యత. ముఖ్యంగా సంత రోజులలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి తనిఖీలు తప్పనిసరి" అని స్పష్టం చేశారు. పోలీసుల ఈ చర్యలతో హుకుంపేట శనివారం సంత ప్రాంతంలో ట్రాఫిక్ సాఫీగా సాగడంతో పాటు, ప్రజల్లో భద్రతాపై విశ్వాసం పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేస్తామని పోలీసులు తెలిపారు.

## జిల్లా స్థాయి రాంబో కిక్ బాక్సింగ్‌లో గిరి విద్యార్థుల మెరుపులు

**చోడవరంపాడేరు క్రీడాకారులు**

**11 పతకాలతో ఘన విజయం**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యార్థులు క్రీడా రంగంలో మరోసారి తమ సత్తా చాటారు. ఇటీవల ఫిబ్రవరి 28న విశాఖపట్నం పూర్ణ మార్కెట్ సమీపంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి రాంబో కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్లో అల్లూరి జిల్లా విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి మెడల్స్ వర్షం కురిపించారు. ఈ పోటీల్లో అనకాపల్లి జిల్లా చోడవరం నుంచి 11 మంది, అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 4 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యం, ధైర్యసాహసాలు, పట్టుదలతో ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. ముఖ్యంగా రాము కిక్ బాక్సింగ్ అకాడమీకి చెందిన అల్లూరి జిల్లా విద్యార్థులు నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు. గోల్డ్ మెడల్స్ సాధించిన అల్లూరి జిల్లా క్రీడాకారులు: వి. బాలేష్ హుకుంపేట మండలం, తడిగిరి పంచాయతీ, కొండ చీడడిపుట్టు గ్రామం 60 కేజీల విభాగం గోల్డ్ మెడల్ ఎన్. గంగాధర్ పెద్దబయలు మండలం, పర్రెడ గ్రామం 50 కేజీల విభాగం గోల్డ్ మెడల్ టి. రామ్ సాయి (తాంగుల రామానాయుడు కుమారుడు) హుకుంపేట మండలం, పాతకోట పంచాయతీ, దిగరూడి గ్రామం 48 కేజీల విభాగం గోల్డ్ మెడల్ యు. చరణ్ పెద్దబయలు మండలం, వనబంగి పంచాయతీ, చీమ ఉకుర్భాగ్రామం 55 కేజీల విభాగం గోల్డ్ మెడల్ ఘనంగా ప్రారంభమైన ఛాంపియన్‌షిప్ ఈ జిల్లా స్థాయి రాంబో కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను



ఆర్గనైజర్ కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ సౌత్ జోన్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, జీవీఎంసీ ఛైర్మన్ హాజరై పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. విజేతలకు ప్రశంసల జల్లు "ఎస్.కె. మౌలానా మార్షల్ ఆర్ట్స్" అకాడమీ మరియు రాంబో కిక్ బాక్సింగ్ మేనేజ్‌మెంట్ నిర్వాహకులు విజేతలను ఘనంగా అభినందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఛాంపియన్‌లుగా ఎదిగి జిల్లా, రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కోచ్ రామారావు, చోడవరం కోచ్ షేక్ హుసేన్, రామానాయుడు తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన ప్రాంత విద్యార్థులు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుతూ రాష్ట్ర స్థాయికి అడుగులు వేస్తుండటం అల్లూరి జిల్లాకు గర్వకారణంగా నిలుస్తోంది.

## జమ్మికుంటమడిపల్లి మార్గంలో కెనాల్ బ్రిడ్జ

**ప్రమాదపు అంచున ప్రజల ప్రాణాలు**

**అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన వంతెన**

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఇంద్రనగర్ నుంచి మడిపల్లి తాళ్లకు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న ా౼ౠా కెనాల్ బ్రిడ్జ రోజు రోజుకూ ప్రమాదకరంగా మారుతోంది. సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే రైతులు, కూలీలు, వాహనదారులు ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోంది. బ్రిడ్జపై రక్షణ గోడలు లేకపోవడం, పాడైపోయిన స్లాబ్‌లు, కెనాల్ వైపు తెరుచుకున్న అంచులు వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా వాహనాలు నేరుగా కెనాల్‌లో పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వర్షాకాలంలో ఈ మార్గం మరింత ప్రాణాంతకంగా మారుతోంది. ఈ బ్రిడ్జ మీదుగా రోజూ వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాలు అధికంగా రాకపోకలు సాగిస్తుంటాయి. అయినప్పటికీ ఇప్పటివరకు మరమ్మత్తులు గానీ, హెచ్చరిక బోర్డులు గానీ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి వంతెనల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే ప్రాణనష్టం జరిగిన ఘటనలు ఉన్నప్పటికీ, జమ్మికుంటలో మాత్రం ప్రమాదం జరిగాకే చర్యలు తీసుకునే పరిస్థితి కనిపిస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం





చేస్తున్నారు. తక్షణమే చేపట్టాల్సిన చర్యలు: బ్రిడ్జను వెంటనే సమగ్రంగా పరిశీలించాలి రక్షణ గోడలు (సైడ్ వాల్స్) నిర్మించాలి పాడైన స్లాబ్‌లు, భాగాలను తక్షణమే మరమ్మత్తు చేయాలి హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలి ఈ మేరకు స్థానిక రైతులు, వాహనదారులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా ఇరిగేషన్, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని మడిపల్లి బీజేపీ నాయకులు ఒళ్ళాల సాంబయ్య గట్టిగా కోరుతున్నారు

## గంజాయి మహమ్మారిని తరిమికొడదాం

**మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం!లి**

**అరకు లో ఘనంగా 'అభ్యుదయం' అవగాహన ర్యాలీ**

**150 మందితో 3 కిలోమీటర్ల రన్ మారుమోగిన 'సే నో టు డ్రగ్స్' నినాదాలు**

**లిడీఎస్పీ అభిషేక్**

**సామాన్యుడి అస్త్రం అరకు :** మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అభ్యుదయం' అవగాహన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పాడేరు ఎస్డిపిఓ ఆర్. అభిషేక్ శర్మ పర్యవేక్షణలో, అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, అరకు ఎస్సై గోపాల రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ



అవగాహన కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పత్రికా విలేకరులు, టూరిస్టులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాలపై తమ నిరసనను తెలియజేశారు. ముందుగా అవగాహనడ అనంతరం పరుగుల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా తొలుత విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, సామాజిక దుష్పరిణామాలు, భవిష్యత్‌పై పడే ప్రభావంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అరకు పోలీస్ స్టేషన్ నుంచి రాజధాని జంక్షన్ వరకు 3 కిలోమీటర్ల రన్ నిర్వహించి, మత్తు పదార్థాల వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. డ్రగ్స్ యువత భవిష్యత్తుకు పెనుముప్పు గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత జీవితం ఎలా నాశనం అవుతుందో పోలీసులు వివరించారు. డ్రగ్స్ వల్ల మెదడుపై పడే ప్రభావం, కుటుంబ వ్యవస్థలపై వచ్చే దుష్పరిణామాలను తెలిపే ప్రత్యేక వీడియోలను విద్యార్థులకు ప్రదర్శించారు. మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను కోల్పోయిన వారి నిజ సంఘటనలు యువతను ఆలోచింపజేశాయి. వీధుల్లో మారుమోగిన నినాదాలు "వద్దు వద్దు గంజాయి వద్దు", "సే నో టు డ్రగ్స్" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు అరకు వీధుల్లో మారుమోగి ప్రజలను ఆకర్షించాయి. యువత చదువుపై దృష్టి పెట్టాలి ఎస్డిపిఓ అభిషేక్ శర్మ ఈ సందర్భంగా ఎస్డిపిఓ అభిషేక్ శర్మ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, పత్రికా విలేకరులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మత్తు పదార్థాలకు 'నో' చెప్పిన అరకు స్వచ్ఛమైన సమాజానికి బాటలు వేసిన 'అభ్యుదయం.

## చిన్నారి పరుగుల రాణికి అండగా నిలిచిన అరుకు ఎంపీ

**గిరిజన క్రీడా ప్రతిభకు చేయూత జీవన తన్య క్రీడా**


**అవసరాలన్నీ భరించనున్న డా. గుమ్మ తనూజ వినయ్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** గిరిజన ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనే సంకల్పానికి నిదర్శనంగా అరుకు పార్లమెంట్ సభ్యురాలు డా॥ గుమ్మ తనూజ వినయ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అరకు ఎంపీ నివాస కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, చిన్నారి పరుగుల రాణి కోర్ర జీవన తన్యకు రూ. 10,000/- ఆర్థిక సహాయం అందజేసి ఆమెను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. గిరిజన గడ్డపై పుట్టిన ప్రతిభకు గుర్తింపు అరకువేలి మండలం లిట్టిగూడ గ్రామానికి చెందిన జీవన తన్య తండ్రి బాబురావు గిరిజన రైతు కూలీ. కష్టసాధ్యమైన పరిస్థితుల్లోనూ జీవన తన్య తన ప్రతిభతో పరుగుల క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తోంది. ఇటీవల వీఐటీఆర్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వైజాగ్ (జూనియర్) హాఫ్ మారథాన్‌లో 3వ స్థానం, అలాగే విశాఖ నేవీ మారథాన్‌లో 1వ స్థానం సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. శిక్షణ నుంచి ప్రయాణం వరకూ పూర్తి మద్దతు జీవన తన్య క్రీడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,నాణ్యమైన శిక్షణ, అవసరమైన క్రీడా పరికరాలు, జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలకు ప్రయాణ ఖర్చులు, నైపుణ్యం గల కోచ్‌లతో శిక్షణ, అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయం అన్నీ తానే భరించనున్నట్లు అరుకు ఎంపీ డా॥ గుమ్మ తనూజ వినయ్ హామీ ఇచ్చారు. గిరిజన క్రీడాకారులకు స్ఫూర్తి వయసులో చిన్నదైనప్పటికీ అసాధారణ ప్రతిభ కనబరుస్తున్న జీవన తన్యకు జాతీయ స్థాయిలో పతకాలు సాధించే పూర్తి అవకాశం ఉందని ఎంపీ పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితో మరిన్ని గిరిజన యువతీ యువకులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మాజీ యువజన విభాగ జిల్లా అధ్యక్షులు ఎల్.బి. కిరణ్ కుమార్, అడ్డుమండ సర్పంచ్ గుమ్మ శ్యాంసుందర్, రూడకోట సర్పంచ్, పెదబయలు మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు కాతారీ సురేష్, వైసీపీ నాయకులు బాలు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## డెహ్రాడూన్‌లో ఏంజెల్ చక్మా హత్యకు వ్యతిరేకంగా జమ్మికుంటలో కొవ్వొత్తుల ర్యాలీ

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద :** ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో దారుణ హత్యకు గురైన ఏంజెల్ చక్మాకు న్యాయం చేయాలంటూ జమ్మికుంట ఐబీ గెస్ట్ హౌస్ వద్ద ఎన్ఎస్‌యూఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పర్వేజ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళుల కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మొహమ్మద్ మాట్లాడుతూడ త్రిపుర రాష్ట్రానికి చెందిన ఏంజెల్ చక్మా డెహ్రాడూన్‌లోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో ఎంబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి అని తెలిపారు. డిసెంబర్ నెల 9వ తేదీన కొందరు యువకులు కత్తులు, పదునైన ఆయుధాలతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో బీఎస్ఎఫ్ జవానుగా మణిపూర్‌లోని టాంగ్ జెంగ్లో ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారని చక్మాలను కొంతకాలంగా కొందరు యువకులు "చైనీస్ మోమో" అంటూ జాతి విద్వేష వ్యాఖ్యలతో వేధిస్తున్నారని ఏంజెల్ తండ్రి తరుణ్ ప్రసాద్ చక్మా ఆరోపించారు. తాము భారతీయులమని వివరణ ఇచ్చినప్పటికీ వినకుండా విద్వేషపూరితంగా దూషిస్తూ కత్తులు, ఇతర పదునైన ఆయుధాలతో దారుణంగా దాడి చేయడం వల్ల ఈ విషాద ఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శివ, శ్రీనివాస్, మణికంఠ, దినేష్, శ్రీనాథ్, సంతోష్, రాజ్‌కుమార్, రవి, వెంకటేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్‌లో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

## మహిళా సాధికారతకు ఆమె జీవితం ఆదర్శం

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** భారతదేశపు తొలి మహిళా గురువు, మహోన్నత సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. పూలే సమాజానికి, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి అందించిన సేవలను వక్తలు ఘనంగా కొనియాడారు. నేటి తరాలకు స్ఫూర్తిదాయకం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సావిత్రీబాయి పూలే జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని అన్నారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ భర్త జ్యోతిరావు పూలే సహకారంతో మహిళల కోసం పాఠశాలలు స్థాపించి, విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నిరూపించారని తెలిపారు. చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే గడిపిన సావిత్రీబాయి పూలే జీవితం నేటి రాజకీయ నాయకులకు, సామాజిక కార్యకర్తలకు ఆదర్శమని అన్నారు. ఆమె ఆలోచనలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో అమలు చేయాలని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ హాజరయ్యారు. అలాగే పూలే జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్,



సందెల్ల వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల నరేష్, రాజేష్, సందీప్, రాజేందర్, బీమోజు సదానందం, బండారి సదానందం, సొల్లు సునీత, నాగమణి, సమ్మయ్య ముదిరాజ్, మార్తరవీందర్, ఖాలీద్ హుస్సేన్, గడప రాజు, రవీందర్, వేణుగోపాల్, వేల్పుల రత్నం, ఉపాధ్యాయులు దేవిక, దివ్య, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** కోరపల్లి మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త బోయిని లావణ్యసమ్మయ్య, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీ పింగిలి చైతన్యరమేష్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు వెంకటేశ్వర్లపల్లి గ్రామం మరియు జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ మాధవి, పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున మహిళలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే సేవలు సమాజానికి చిరస్మరణీయమని అన్నారు. మహిళలు విద్య ద్వారా ముందుకు సాగినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. అలాగే పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఆమె చూపిన విద్యా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. వక్తలు మాట్లాడుతూ, మహిళా హక్కులు, సమానత్వం, విద్య విస్తరణలో సావిత్రిబాయి పూలే చేసిన సేవలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ



బోయిని లావణ్యసమ్మయ్య, పింగిలి చైతన్యరమేష్ సామాజిక ఉద్యమాభివందనాలు తెలియజేశారు

# విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమన్న తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల :** దేశ తొలి ఉపాధ్యాయిని సంఘసంస్కర్త రచయిత్రి సావిత్రిభాయి పూలే అని ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్యగా సుపరిచితురాలు అని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు.కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంధాలయం లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గ్రంథాలయ గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించి ఉద్యమించారని భాస్కర్ కొనియాడారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిన మహనీయులు వారని సమాజంలోని కులతత్వం ధోరణి కలిగిన చాలామంది పండిత మేధావులు అందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. పీడిత ప్రజల కోసం ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం ఎనలేని



కృషిచేసిన తొలి తరం ఉద్యమకారుని, ఉపాద్యాయురాలు, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. 18 31 జనవరి 3న మహారాష్ట్రలోని నైగాన్ ప్రస్తుత సతారా జిల్లా ఆమె జన్మస్థలం కాగా 1897 మార్చి 10న ఆమె ఈ లోకాన్ని విడిచారు అన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియూ రాష్ట్ర నాయకులు చింత భూమేశ్వర్, సిపిఐ నేతలు మౌలానా, చెన్న శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, న్యాయవాది ప్రేమ్ సాగర్ గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికే ఆదర్శం సావిత్రీబాయి పూలే

## తాజా మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల :** మహిళా లోకానికే సావిత్రీబాయి పూలే ఆదర్శమని తాజా మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తేవడమే కాకుండా గొప్ప రచయిత, సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మాతృమూర్తి సావిత్రీబాయి పూలే అని మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. స్త్రీ అభ్యుదయవాది, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వీరవనిత సావిత్రీబాయి పూలే పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు



ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాజీ కౌన్సిలర్ మేక పద్మావతీ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** సంఘసంస్కర్త, సామాజిక విప్లవకారిణి, ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి అయిన మాత సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు శనివారం జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కరిస్ట్, కవి, రచయిత మారేపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో బహుజన సామాజిక పరివర్తన వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూరాబాద్ ఏసీపీ మాధవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే పూర్వికుల మూలాలు తెలంగాణ ప్రాంతానికి చెందిన నిజామాబాద్ జిల్లా బోధన్, నాందేడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. 1840లో కేవలం 9 ఏళ్ల వయసులోనే 12 ఏళ్ల మహాత్మ జ్యోతిరావు పూలేతో ఆమె వివాహం జరిగిందని, ఆ సమయంలో నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్తే మొదటి గురువుగా నిలిచి చదువు నేర్పారని వివరించారు. భర్త ప్రోత్సాహంతో విద్యాభ్యాసం చేసి భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన సావిత్రిబాయి పూలే, పీడిత వర్గాల ప్రజల ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి అంకితమయ్యారని అన్నారు. పుణేలో 54 పాఠశాలలను స్థాపించి మహిళా విద్యకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. విద్య వల్లనే సమాజం ఉన్నతంగా మారుతుందని, నేడు మహిళలు అంతరిక్ష పరిశోధన వంటి ఉన్నత రంగాల్లో రాణించగలుగుతున్నారంటే దానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి అని ఏసీపీ మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్, సహకార సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు పింగిలి రమారమేష్, పబ్బు భార్గవి, పూదరి రేణుకశివకుమార్, డాక్టర్ వర్ణ, గుంటి సామ్రాజ్యం, మెప్మా అధికారి మల్లేశ్వరి, బుడిగ శ్రీకాంత్, సాయిని రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ ఉద్యోగినిలు, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ కుమార్తెకు ఆశీస్సులు

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** హుజూరాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ కుమార్తె 21వ రోజు శుభకార్యాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి అర్జున్ కుటుంబ సభ్యులకు అభినందనలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ ఎంపీ కెప్టెన్ బి. లక్ష్మీకాంతారావు, మాజీ రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ వి. నవీన్ చంద్, జిల్లా అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎంవీఐ కంచి వేణు, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, రిటైర్డ్ ఏసీపీ వి. రమణమూర్తి, సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఈవో సబ్బని వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అలాగే న్యాయవాదులు ముక్కెర రాజు, లక్ష్మణమూర్తి, సాంబమూర్తి, అందే వెంకటేశ్వరరావు, స్వర్ణోదయం ప్రతినిధి మండల యాదగిరి, పలువురు మాజీ కౌన్సిలర్లు, సీనియర్ పాత్రికేయులు కూడా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, హాజరైన అతిథులకు అర్జున్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# వాట్సాప్ మెసేజ్‌తో రూ.65 వేల సైబర్ మోసం

## జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ కేసు నమోదు



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** జమ్మికుంటకు చెందిన నోముల కీర్తి కుమార్ సైబర్ మోసానికి గురైన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితేడ జమ్మికుంట చెందిన నోముల కీర్తి కుమార్‌కు తన స్నేహితుడైన బాలరాజు పేరుతో వాట్సాప్‌లో మెసేజ్ వచ్చింది. "నా అకౌంట్ పనిచేయడం లేదుడ అత్యవసరంగా రూ.65 వేల అవసరం ఉంది" అంటూ సందేశం రావడంతో, అది నిజమేనని నమ్మిన కీర్తి కుమార్ వెంటనే అతడు పంపిన నంబర్‌కు గూగుల్ పే ద్వారా రూ.65,000 పంపించాడు. అనంతరం డబ్బులు పంపిన విషయమై బాలరాజుకు ఫోన్ చేయగా, "నా ఫోన్ హ్యాక్ అయిందిడ నేను ఎలాంటి డబ్బులు అడగలేదు" అని చెప్పడంతో కీర్తి కుమార్ అవాక్కయ్యాడు. తాను సైబర్ మోసానికి గురైనట్లు గ్రహించిన అతడు వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి వాట్సాప్ మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా ముందుగా సంబంధిత వ్యక్తిని నేరుగా సంప్రదించి నిర్ధారించుకోవాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు.

# పెసా గ్రామ కమిటీ తీర్మానాలు ద్వారా పోలవరం జిల్లా పై అభిప్రాయ సేకరణకు ప్రత్యేక తేదీలు ప్రకటించాలి.

ఏపీ ఆదివాసీ జేఏసీ, ఆదివాసీ మహాసభ డిమాండ్.

పోలవరం జిల్లా పై అభిప్రాయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని పేపర్ ప్రకటన ఇవ్వటం సరికాదు.

**సామాన్యుడి అస్త్రం పోలవరం జిల్లా** పోలవరం పేరును ఆదివాసీలు అధికంగా ఉన్న జిల్లాకు పెట్టడం సమంజసం కాదు.పోలవరం ప్రాజెక్టు వలన సర్వం కోల్పోయి తీవ్రంగా ఆదివాసీలకు వారసత్వంగా సంక్రమించిన భూమి నీరు అడవి సహజ సంపదలకు సంస్కృతి సంప్రదాయాలకుకు తీవ్ర నష్టం జరిగింది, గిరిజనేతరులకు లాభం కలుగుతుంది. కావున రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్ 12 మండలాలను కలిపి పోలవరం జిల్లా ప్రకటించే కంటే, ప్రస్తుత పోలవరం డివిజన్ మరియు సబ్ ప్లాన్ లో ఉన్న అన్ని గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చి తొలి స్వతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ సభ సభ్యులు జైపాల్ సింగ్ ముండా 123 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముందుగా నివాళులర్పించామన్నారు.తెల్లం శేఖర్ మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెసా గ్రామసభల ద్వారా పోలవరం జిల్లా పై అభిప్రాయాలు తీర్మానాల ద్వారా స్వీకరించేందుకు ప్రత్యేకమైన తేదీ మరియు టైము ప్రకటించాలని డిమాండ్ చేశారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అరకులో ఆదివాసి నిరుద్యోగులకు వంద శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీల తోనే భర్తీ చేస్తామన్న హామీని (టీఏసి) ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని డిమాండ్



చేశారు.ఆదివాసీ పోరాట యోధులు పోరాడి సాధించిన షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ, అరగాటి వీరభద్రారెడ్డి, నాగిరెడ్డి, నడిపూడి గాంధీ రెడ్డి, పి. బాబురావు, మడకం సంకురమ్మ, ముత్యాల రెడ్డి, కారుకొండ సుబ్బారెడ్డి, కారం శ్రీనివాసు దొర మొదలైన వారు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నాణ్యత కరువు

రోడ్ వేసిన 20 రోజులకే పగులు ఇస్తున్న దుస్థితి

విజిలెన్స్ అధికారులు ఎంక్వయిరీ చేస్తే క్వాలిటీ వెలుగు లోకి




**సామాన్యుడు అస్త్ర రంపచోడవరం:** మండలంలో పోక్స్ పేట నుండు ఉట్ల ఎళ్లే రహదారి గత 20 రోజుల క్రితం 77 లక్షల 50.000 రూపాయలు నాబార్డ్ నిధులతో వేయడం జరిగింది. ఐటిడిఏ ఆదేశాల మేరకు గిరిజన ప్రాంతాల్లో రోడ్ నాణ్యత తో వెయ్యాలని ప్రభుత్వం ఆదేశాల జారీచేసిన పోక్స్ పేట రోడ్లో మాత్రం నాణ్యత కరువు అయ్యింది అని తెలుస్తుంది.రోడ్ వేసిన నెల రోజులు కాకుండా ముక్కలు గా పెచ్చులు ఉండిపోయింది.. సంభంచిన అధికారులు నిర్లక్ష్యం కారణంగా రోడ్ నాణ్యత లేదుని పలువురు బహిరంగనే అంటున్నారు. ఉన్నతఅధికారులు స్పందించి విజిలెన్స్ ఎంక్వయిరీ చేస్తే క్వాలిటీ వెలుగులోకి వస్తాయి.. సంబంధించిన శాఖ అధికారులు స్పందించకపోతే ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని పలువురు బహిరంగనే తెలియజేశారు

## హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ** నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు, నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ లకు ఘనంగా సత్కారం జరిగింది.ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ఉపసర్పంచ్ మూల కిరణ్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు అక్షరాలు నేర్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సమాజంలో అసమానతుల మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన వారి ఆశయాలను కొనసాగించాలని, వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నూతన సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ఉపసర్పంచ్ మూల కిరణ్ గౌడ్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాల కోసం, అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు తుమ్మ ఆరోగ్యమ్మ, పి విద్యావతి అంగన్వాడి టీచర్లు సంధ్య, మమత, మహిళా పొదుపు సంఘాల సీఏ పిన్నింటి కవిత,ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనగాం జిల్లా తైక్వాండో విద్యార్థికి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం డీసీపీసీఐల ప్రశంసలు

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగాం జిల్లా, నెల్లుట్ల గ్రామానికి చెందిన బోజ్జం కుమార్ కుమారుడు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్, అసోసియేట్ ఎన్సీసీ అధికారి (ఏఎన్ఓ) జాతీయ స్థాయి తైక్వాండో ఈవెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. 10 రాష్ట్రాల నుంచి 927 మంది పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, ఆయన భాగస్వామ్యంతో 8,55,460 రౌండ్‌హౌస్ కిక్స్ పూర్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించారు. ఈ విజయానికి గుర్తింపుగా నేడు డీసీపీ రాజా మహేంద్ర నాయక్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, లెఫ్టినెంట్ బోజ్జం సాకేత్ కుమార్‌ను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కఠినమైన శిక్షణ, నిరంతర కృషితో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తున్న కోచ్ అబ్బాస్‌ను డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మరియు సీఐ సత్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం జనగాం యువతకు




క్రీడలు మరియు జాతీయ సేవ పట్ల మరింత ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఎం.డి. అజహారుద్దీన్ మాట్లాడుతూ, యువత ఎప్పుడూ క్రీడలపై దృష్టి సారించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రులు మరియు దేశానికి గర్వకారణంగా నిలవాలని తెలియజేశారు

## జబ్బార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

**సామాన్యుడి అస్త్రం జనగామ** జబ్బార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శివునిపల్లి హైస్కూల్ లో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ గారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే బాలిక విద్య కోసం అహర్నిశలు కృషి చేసారని గుర్తు చేశారు స్త్రీలను వంటింటి కుందేళ్లుగా చూసే అనాగరిక సమాజం లో స్త్రీ విద్య కోసం అనేక అవమానాలు ఎదుర్కొని నిలబడి 1848 జనవరి 1 నా పూణే లో మొట్ట మొదటి బాలిక విద్యాలయాన్ని ప్రారంభించారని అన్నారు. అదే కాకుండా ప్లేగు వ్యాధి బాధితులను అక్కున చేర్చుకొని వారికీ సేవలు చేసి అదే వ్యాధికి బలై అసువులు బాశారని అన్నారు.ఆ మహనీయురాలిని ఆదర్శంగా తీసుకొని బాలికలు బాగా చదువుకొని సమాజం లో అత్యున్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జబ్బార్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి జబ్బార్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితం




ప్రతి బాలికకు ఆదర్శం అని, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత సావిత్రి బాయి పూలే అని అన్నారు. అంతటి మహనీయురాలిని స్మరించుకోవడం మా అదృష్టం అని అన్నారు.అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు రహ్మతుల్లాహ్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం డి యునస్, యూత్ ఆర్గనైజషన్ ప్రెసిడెంట్ సయ్యద్ అయాస్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు పస్తం పృథ్వి, ఫౌండేషన్ సభ్యులు సమీర్, రషీద్, అఖిల్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ చే టిపిటిఎఫ్ జనగామ జిల్లా డైరీ కాలమానిని ఆవిష్కరణ

**సామాన్యుడి అస్త్రం జనగామ** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ 2026 సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష మరియు అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారి పింకేశ్ కుమార్ జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగంలో జనగామ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపడానికి టిపిటిఎఫ్ కృషి చేయాలని కోరారు, ఈ సారి పదవ తరగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో ఉపాధ్యాయులు బాగా పని చేశారని అభినందనలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు జిల్లాలో అన్ని పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్,జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు ఎన్ ఎన్ రాజు, ఎండి అంకుశావలి మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యతలకు ముందువరుసలో ఉంటుందని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం




అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పూర్వ అధ్యక్షులు బి లక్ష్మయ్య, జిల్లా బాధ్యులు శ్రీహరి, రాజారెడ్డి, వజ్రయ్య , రాజేంద్ర కుమార్, దూడల రమేష్, శారద, కవిత, మధుసూదన్ వివిధ మండల కమిటీ బాధ్యులు, వరప్రసాద్, మల్లారెడ్డి, ఖలీల్, గణేష్ , రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రీయ పద్ధతిలో వార్డుల సమస్య పూర్తి చేయాలి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో గందరగోళంగా మారిన ఓటర్ల జాబితా శివాలయం కాలనీలో ఉన్న కొంత భాగాన్ని 6.వార్డులో మరికొంత భాగాన్ని. 13. వార్డులో కలపడం జరిగింది. ఆఫీసర్స్ కాలనీలల్లో కొంత భాగాన్ని 6.వ వార్డు కొంత భాగాన్ని 13.వ వార్డు పరిధిలో కలపడంతో పాటు వార్డుల ఒక్క పరిధి ఐన దదపుగా 3.కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇలా ఉండడం వలన పాలన పరమైన సమస్యలు తలెత్తుతున్నాయి ఇంతకుముందు ఇట్టి కాలనీలలో కొంత భాగాన్ని 16.వ వార్డు 17.వ వార్డు లో కలపడం వలన గత 5.సంవ కాలంలో ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదు ఇట్టి విషం పై 15-07-2022. 17-10-2024. రోజున గత మున్సిపల్ కమిషనర్ కు తెలంగా రాష్ట , కేంద్ర ఎలక్షన్ కమిషన్ కి కూడా దరఖాస్తు సమర్పించడం జరిగింది కావున గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ బాలా కృష్ణ ని కలిసి శివాలయం కాలనీ ఆఫీసనర్ కాలనీ ఏదైనా ఒకే వార్డులో ఉండే విధంగా పాలన పరమైన సమస్యలు తలెత్తకుండా చూడాలని శివాలయం కాలనీ ఆఫీసనర్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో.కేతొజి వినోద్. రాములు. నాగరాజు. నరేష్. శివ. ప్రభుదాస్. మురళి విజయ్. తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సర్పంచ్ కృష్ణ



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని బైలంపూర్ గ్రామ సర్పంచ్ మచ్చల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం పౌర్ణమి నాడు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీశైలం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం మల్లికార్జున స్వామి కరుణ కటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ పౌర్ణమి సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగింది అని అన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ములుగు మండలం యాదవ సంఘము అధ్యక్షులు ఐలయ్య యాదవ్, క్షీరసాగరం రాజు, ,దయ్యాపు నాగరాజు,పెంటమీది కుమార్, పెంటమీది కృష్ణ,పెంటమీది స్వామి, పెంటమీది బాలస్వామి,పెంటమీది స్వామి,చేబర్తి సురేష్,చేబర్తి మహేష్ దయ్యాపు పరుశరాములు పాల్గొన్నారు

## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

పగిగపాటి భవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా


**సామాన్యుడి అస్త్రం జనగామ** పగిగపాటి భవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగభీమ్ రాజు మాట్లాడుతూ



ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పగిగపాటి భవీన్ రెడ్డి కి అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా నిరాశ్రయులకు అనాథలకు నిరుపేద కుటుంబాలకు ఉండడానికి నీడ కట్టుకోవడానికి బట్ట తినడానికి ఆహారం నిత్యవసర సరుకులు అందించి మీ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రతి ఒక్కరు ప్రజలు యువత ఒకే వేదికను ఏర్పాటు చేసుకొని నిరాశ్రయులకు అండగా నిలవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, వైష్ణవి, కొయ్యడ విశ్వ, బింగి నరసింహులు,గాజులపాటి మోక్షజ్ఞ,ఎండి యాకూబ్ ఎండి అఫ్రోజు, ఏలూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సామాన్యుడి అస్త్రం జనగామ** వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంగళంపల్లి రాజు పాల్గొని వారు




మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘననివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరేష్ వెంపటి అజయ్ నల్ల సుధీర్ రాజు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు




# 'మత్తు వదలరా' దర్శకుడి కొత్త సినిమా టీజర్ రిలీజ్

'మత్తు వదలరా' సినిమాలతో ఆకట్టుకున్న దర్శకుడు రితేశ్ రానా.. కమెడియన్ సత్యని హీరోగా పెట్టి ఓ మూవీ తీస్తున్నాడు. అదే 'జెట్లీ'. ఇప్పుడు న్యూఇయర్ శుభాకాంక్షలు చెబుతూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. జనరల్ కంపార్ట్‌మెంట్ హీరో అని సత్య చివరలో చెప్పిన డైలాగ్ ఫన్నీగా ఉంది. సత్య, వెన్నెల కిశోర్, రియా సింఘా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాని పూర్తిగా ఫ్లైట్‌లోనే తీసినట్లు గ్లింప్స్ చూస్తే అనిపించింది. హైజాక్ లాంటిది జరిగితే విమానంలోని ఉన్న వాళ్లు ఎలా ప్రవర్తించారు, తద్వారా ఎలాంటి కామెడీ వచ్చిందనే పాయింట్‌తో మూవీ తీశారనిపిస్తుంది. వెన్నెల కిశోర్ పాత్ర.. నువ్వు హీరోవా? టైర్ 1? టైర్ 2? అని సత్య పాత్రని అడిగితే.. జనరల్ కంపార్ట్‌మెంట్ అని బాగుంది. బహుశా వేసవిలో దీన్ని థియేటర్లలోకి తీసుకొస్తారేమో?

# క్వీన్ ఆఫ్ 'మార్క్'గా దీప్శిఖ చంద్రన్.. ఫ్యాన్స్ ఫిదా



కన్నడ సూపర్‌స్టార్ కిచ్చా సుదీప్ హీరోగా నటించిన హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మార్క్'.డిసెంబర్ 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తూ బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన దీప్శిఖ చంద్రన్ నటన, స్క్రీన్ ప్రెజెన్స్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. కన్నడ సినీ ఇండస్ట్రీలో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన దీప్శిఖ చంద్రన్.. ఈ చిత్రంలో బలమైన పాత్రలో కనిపించి అద్భుతమైన ప్రశంసలు అందుకుంటోంది. ఆమె యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆమె ధీరవనిత పాత్రకు మహిళా ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకులు దీప్శిఖను "మార్క్ క్వీన్", "క్వీన్ ఆఫ్ మార్క్" అని పిలుచుకుంటూ సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాధారణంగా యాక్షన్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలు పరిమితంగా ఉంటాయి కానీ, 'మార్క్'లో దీప్శిఖ పాత్ర బలంగా నిలిచి సినిమాకు మరింత బలం చేకూర్చింది. పాజిటివ్ మౌత్ టాక్, థియేటర్ స్పందనతో 'మార్క్' కన్నడ మార్కెట్‌లో దూసుకుపోతోంది. ఈ విజయం దీప్శిఖ చంద్రన్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కన్నడ ప్రేక్షకులకు కొత్త క్రష్‌గా మారిన దీప్శిఖకు గుర్తింపు, ఆదరణ పెరుగుతున్నాయి.

# మెగా హీరోలకి వరుస డిజాస్టర్స్.. ఆశలన్నీ మన శంకర వరప్రసాద్ గారుపైనే!



ప్రస్తుతం మెగా హీరోలకి బ్యాడ్ టైమ్ నడుస్తుంది. ఇటీవలి కాలంలో ఆ ఫ్యామిలీ నుండి వచ్చిన హీరోల సినిమాలు బాక్సాఫీస్ దగ్గర నిరాశపరిచాయి. కొద్ది రోజుల క్రితం విడుదలైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'హరిహర వీరమల్లు' ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ రాబట్టలేకపోయింది. అంచనాలకు విరుద్ధంగా, తొలి రోజే ఈ చిత్రం టైర్-1 హీరోల రేంజ్ ఓపెనింగ్స్ కన్నా తక్కువ వసూళ్లు నమోదు చేసింది. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'హరిహర వీరమల్లు' మూవీ, తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.64.74 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. మొత్తంగా రూ.44.7 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్టు సమాచారం. హరిహర వీరమల్లు చిత్రానికి మొత్తంగా రూ.128 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. అందులో 33 శాతం మొదటి రోజు రాబట్టగలిగాడు పవన్ కళ్యాణ్. అయితే సెకండాఫ్‌కి తీవ్రమైన నెగిటివ్ టాక్ రావడంతో రెండో రోజు అడ్వాన్స్ బుకింగ్స్‌పై ఆ ప్రభావం తీవ్రంగా పడింది అని చెప్పాలి. తొలిరోజుతో పోలిస్తే రెండో రోజు ఈ మూవీకి 30 శాతం కూడా టికెట్లు అమ్ముడు కాలేదు. మరోవైపు అదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎడతెడపి లేకుండా కురుస్తున్న వర్షాలు కూడా 'హరిహర వీరమల్లు' మూవీ వసూళ్లపై ప్రభావం చూపించాయని ట్రేడ్ పండితులు అంటున్నారు. 'హరిహర వీరమల్లు' మూవీ రూ.30 నుంచి రూ.50 కోట్ల వరకూ నష్టాలు చవిచూసిందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఇటీవల వచ్చిన ఓజీ చిత్రం సేఫ్ జోన్‌లో పడ్డా కూడా, అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించలేకపోయిందని సమాచారం. ఫ్యాన్స్ మాత్రమే ఈ సినిమాని ఎంజాయ్ చేశారని అంటున్నారు. 'హరిహర వీరమల్లు'తో పాటు, ఇటీవల మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన సినిమాలు వరుసగా డిజాస్టర్లు అయ్యాయి. పవన్ కళ్యాణ్ ఓజీ చిత్రం కాస్త ఉపశమనం కలిగించింది. చిరంజీవి 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం'భోళా శంకర్' భారీ ఫెయిల్యూర్ (రూ.50 కోట్ల గ్రాస్ కూడా సాధించలేకపోయింది). ఇక రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' రూ.350 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కగా, కనీసం రూ.100 కోట్ల షేర్ కూడా రాబట్టలేక ఎపిక్ డిజాస్టర్ అయింది. ఇక వరుణ్ తేజ్ వరుసగా గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్', 'మట్కా' చిత్రాలతో వరుస డిజాస్టర్స్ చవి చూశాడు. పంజా వైష్ణవ్ తేజ్ 'ఆదికేశవ'తో మరో డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. ట్రేడ్ విశ్లేషకుల అంచనాల ప్రకారం, గత రెండు సంవత్సరాల్లో మెగా హీరోల సినిమాల వల్ల నిర్మాతలు రూ.300 కోట్లు నుంచి రూ.400 కోట్లు వరకు నష్టపోయినట్టు చెబుతున్నారు.

## ప్రపంచకప్ స్క్వాడ్‌లో కుర్రాళ్లకే అందలం..

# నమీబియా కెప్టెన్‌గా ఎరాస్మస్!

పొట్టి ప్రపంచకప్ వంటి ఐసీసీ టోర్నమెంట్ కోసం అనుభవజ్ఞులకు పెద్దపీట వేయడం చూశాం. కానీ, నమీబియా మాత్రం కుర్రాళ్లకే జై కొట్టింది. కేవలం 10 అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవమే ఉన్న యువకులను వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి తీసుకుంది. గెర్హార్డ్ ఎరాస్మస్ కెప్టెన్‌గా శనివారం 15 మంది సభ్యులను మెగా టోర్నీకి సెలెక్టర్లు ఎంపిక చేశారు. వీరిలో సీనియర్లు 10 మందికాగా.. ఐదుగురు క్రికెటర్లు పట్టుమని పది మ్యాచ్‌లే ఆడడం విశేషం. ధనాధన్ ఆటతో వెలుగులోకి వచ్చిన నమీబియా యువ క్రికెటర్లు ఏకంగా వరల్డ్ కప్ బెర్తు పట్టేశారు. టీ20ల్లో విధ్వంసక ఆటగాడిగా పేరొందిన లౌరెన్ స్టీన్‌కాంప్ ఏడు మ్యాచుల్లో 126.85 స్ట్రయిక్ రేటు నమోదు చేశాడు. మిడిలార్డర్ బ్యాటర్లు జాన్ బాల్ట్, డైలాన్ లీచెర్, విలియం సైతం దమ్మున్న కుర్రాళ్లే. ఇక పేస్ దళంలో 20 ఏళ్ల జాక్ బ్రస్సెల్ కీలకం కానున్నాడు. ఈ యువకెరటం ఇప్పటివరకూ 23 వన్డేలు, 40 టీ20లు ఆడాడు. జాన్ ఫ్రైలింక్, రుబెన్‌లు సైతం అనుభవంగల బౌలర్లే. నిరుడు అక్టోబర్‌లో దక్షిణాఫ్రికాపై సంచలన విజయంలో భాగమైన మ్యాక్స్ హిన్గోకు సైతం ప్రపంచకప్ స్క్వాడ్‌లో చోటు లభించింది. గ్రూప్ ఏలో ఉన్న నమీబియా ఫిబ్రవరి 10న తమ తొలి పోరులో నెదర్లాండ్స్‌తో తలపడనుంది. అనంతరం భారత్, నెదర్లాండ్స్, పాకిస్థాన్, యూఎస్ఏలతో లీగ్ దశ మ్యాచ్‌లు ఆడనుంది. నమీబియా టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : లౌరెన్ స్టీన్‌కాంప్, గెర్హార్డ్ ఎరాస్మస్(కెప్టెన్), విలియం మైబర్గ్, రూబెన్ ట్రంప్లెమన్, జన్ ఫ్రైలింక్, జనే గ్రీన్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, జన్ నికొల్ లాఫ్టీ ఈటన్, జేజే స్మిత్, బెన్ షికాంగో, జన్ బాల్ట్, మ్యాక్స్ హీన్గో, మలాన్ క్రుగెర్, డైలాన్ లీచెర్, జక్ బ్రస్సెల్. ఫిబ్రవరి 7వ తేదీన భారత్, శ్రీలంక వేదికగా టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ఆతిథ్యమిస్తున్న భారత్ అన్ని బోర్డుల కంటే ముందే స్క్వాడ్‌ను వెల్లడించింది. ఆ తర్వాత ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డులు తమ బృందాలను వెల్లడించాయి. త్వరలోనే మిగతా బోర్డులు స్క్వాడ్‌లను ప్రకటించనున్నాయి.



## న్యూజిలాండ్ సిరీస్‌లోనూ షమీకి నిరాశే.. ఇక కెరీర్ ముగిసినట్టే..?



ఒకప్పుడు భారత జట్టు ప్రధాన పేస్ అస్త్రమైన పేసర్ మహమ్మద్ షమీకి మరోసారి చుక్కెదురైంది. దేశవాళీ క్రికెట్‌లో వికెట్లు తీస్తూ నిలకడగా రాణిస్తున్నా సరే అతడిని సెలెక్టర్లు పట్టించుకోవడం లేదు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు శనివారం ఎంపిక చేసిన స్క్వాడ్‌లో ఈ స్పీడ్‌స్టర్ పేరు లేదు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో షమీకి చోటు దక్కుతుందని అందరూ అనుకున్నారు. కానీ, సెలెక్టర్లు మాత్రం మరోసారి ఈ దిగ్గజ బౌలర్‌కు అన్యాయం చేశారు. దాంతో.. ఇక అతడి కెరీర్ ముగిసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు ప్రధాన పేసర్‌గా టీమిండియా విజయాల్లో కీలకమైన షమీ ఇప్పుడు ఒక్క ఛాన్స్ కోసం చకోర పక్షిలా నిరీక్షిస్తున్నాడు. మూడేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్న ఈ వెటరన్ బౌలర్.. జట్టుకు దూరమై రెండేళ్లు అవుతోంది. మోకాలి సర్జరీ నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించిన షమీకి సెలెక్టర్లు చుక్కలు చూపిస్తున్నారు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజయ్ హజారే ట్రోఫీలో ఐదు మ్యాచుల్లో 12 వికెట్లతో చెలరేగాడీ స్పీడ్‌స్టర్. దాంతో.. ఐసీసీ టోర్నీల్లో నిప్పులు చెరిగే షమీని వన్డే ప్రపంచకప్ కోసమైనా న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపిక చేస్తాడని ఊహించారంతా. కానీ, బుమ్రా బదులు సిరాజ్‌కు ఓటేసిన సెలెక్టర్లు హర్షిత్ రానా, అర్ష్‌దీప్ సింగ్‌లను తీసుకున్నారు. అంతే.. ఈసారైనా టీమిండియాకు ఆడే అవకాశం వస్తుందని భావించిన షమీ కలలు కల్లలయ్యాయి.

### ఫిట్‌గా లేదని..

స్వదేశంలో వన్డే ప్రపంచకప్ ముగిశాక.. మోకాలి గాయం నుంచి కోలుకున్న షమీ.. నిరుడు ఆస్ట్రేలియా పర్యటనతో పునరాగమనం చేయాలని అనుకున్నాడు. కానీ, అతడికి చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ భారీ షాకిచ్చాడు. ఫిట్‌నెస్ లేనందునే తనను ఎంపిక చేయలేదని అగార్కర్ చెప్పడంపై షమీ మండిపడ్డాడు. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున తొలి మ్యాచ్‌లోనే నాలుగు వికెట్లతో చెలరేగాడు. 'నేను ఫిట్‌గాలేనని, ఫామ్‌లో లేనని చీఫ్ సెలెక్టర్ అంటున్నాడు. ఒకవేళ ఫిట్ నిరూపించుకొని ఉంటే ఆసీస్ పర్యటనకు తీసుకునేవాళ్లమని కూడా ఆయన అన్నాడు.

## స్పోర్ట్స్

### ఒకే ఓవర్లో 6, 6, 6, 6, 6, 4.. తొలి శతకంతో రెచ్చిపోయిన పాండ్యా!



భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మరోసారి రెచ్చిపోయాడు. ఈమధ్యే దక్షిణాఫ్రికాపై మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన పాండ్యా.. విజయ్ హజారే ట్రోఫీలోనూ పూనకం వచ్చినట్టు చెలరేగాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో విధ్వంసక ఆటతో మొట్టమొదటి సెంచరీ బాదేశాడీ హిట్టర్. బరోడా తరఫున బరిలోకి దిగిన ఈ చిచ్చరపిడుగు విదర్భ బౌలర్లకూ చుక్కలు చూపిస్తూ 68 బంతుల్లోనే శతక గర్జన చేశాడు. హిట్టర్టందు హార్దిక్ పాండ్యా వేరయా అనే మాట మనకు తెలిసిందే. ముఖ్యంగా టీ20లు అంటే చాలు తనలోని విధ్వంసక ఆటగాడిని బయటకు తీసుకొస్తాడీ క్రికెటర్. ఆసియా కప్ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో పునరాగమనం చేసిన అతడు వస్తూ వస్తూనే అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. అనంతరం సఫారీలకు తన బ్యాట్ పవర్ చూపించిన పాండ్యా.. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ ఊచకోత కోశాడు. విదర్భ బౌలర్లను హడలెత్తించిన బరోడా స్టార్.. స్పిన్నర్ రెఖాడే వేసిన 39వ ఓవర్లో మరింత రెచ్చిపోయాడు. వరుసగా 6, 6, 6, 6, 6, 4 బాది 34 రన్స్ పిండుకున్నాడు. బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా విధ్వంసం సృష్టించిన పాండ్యా 68 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో అతడికిది తొలి శతకం కావడం విశేషం.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.